యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

డీసీపీ చైతన్య కుమార్

సైదాబాద్, జూన్ 24: డ్రగ్స్ వల్ల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దెబ్బ తింటుందని, అందుకోసం వాటికి దూరంగా ఉండాలని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ అన్నారు. సైదాబాద్‌లో మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళ వారం ఏర్పాటు చేసిన నార్కోటిక్స్ ఎన్ ఫోర్స్ మెంట్ వింగ్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, అందుకోసం యువత, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వాడితే పోలీసులకు పెట్టుబడి కేసులలో ఇరుక్కుని, బంగారు భవిష్యత్తుకు దూర మవుతారని, అందుకోసం వాటికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు, సిబ్బంది, విద్యార్థులు, సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీకాంత్, సైదాబాద్ డివిజన్ ఏసీపీ సోమ వెంకటరెడ్డి, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కుమార్, సెక్టర్ ఎస్సై సైదమ్మ పాల్గొన్నారు.

పేదలకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి



శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

బడంగ్ పేట్, జూన్ 24: మాధవన్ జీ ఆవేర్ సూపర్ స్పెషా లిటీ హాస్పిటల్ లో ఎంతోమందికి ఉచిత వైద్యం అందిస్తున్నా రని మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ సునీత అంధ్యానా యక్ అన్నారు. మహేశ్వరం మండలంలోని కొత్వాల్ చెర్వు తండాలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానికులకు ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు. 120 మందికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. డాక్టర్ ప్రభాకర్, ఆర్థోపె టిక్ సర్జన్ స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సునీత అంధ్య నాయక్ మాట్లాడుతూ, అవేర్ హాస్పి టల్ వారు అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. చాలామంది పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో పోయి డబ్బులు పెట్టి వైద్యం చేయించుకోలేని వారికి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గ్రామ కార్యదర్శి చరిత, గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, మున్య నాయక్, మాజీ వార్డ్ సభ్యులు లాలూ, సూర్య, రమేష్, రెడ్యా నాయక్, రాజు నాయక్, శశి కాంత్, గోపీసింగ్, యాదగిరి, శ్రీను, నాయకులు, హాస్పిటల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సత్కరించిన కృష్ణానగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న కమలానగర్ కాలనీవాసులు

కాలనీల్లో అభివృద్ధికి సహకరిస్తా

ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, జూన్ 24: కృష్ణానగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి కృష్ణాన గర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన అనంతరం కాల నీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకె ళ్లారు. నూతనంగా ఎన్నికైన కృష్ణానగర్ కాలనీ కార్యవ ర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణానగర్ కాలనీ అభి వృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చెన్నగోని మదన్మోహన్ గౌడ్, ప్రధాన కార్య దర్శి లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి భూషణం యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ చారి, సాంస్కృతిక కార్యదర్శి ముత్యాలు, సంయుక్త కార్యదర్శి రామకృష్ణ, సలహాదారుడు బానోతు శ్రీనివాస్ నాయక్, తదిత రులు పాల్గొన్నారు.

కమలానగర్ స్థలంపై స్టేటస్ కో ఎత్తివేత

హయత్ నగర్, జూన్ 24 : ఎల్బీనగర్ నియోజక వర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ కమలానగర్ స్థలంపై ఆర్డీఓ స్టేటస్ కో ఎత్తివేతకు కృషి చేసిన సంద ర్భంగా మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కమలానగర్ కాలనీ వాసులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలాన గర్ స్థలంపై గతంలో ఓ ప్రైవేట్ వ్యక్తి ఆర్.డీ.ఓ.కార్యా లయం నుండి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారని తెలి పారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని సంప్రదించామని, దీనిపై వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి ఆర్.డీ.ఓ.తో చర్చించి స్టేటస్ కో ఎత్తి వేయించారని తెలిపారు. ఎంతోకాలంగా తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో స్టేటస్ కో ఎత్తివేసిన విష యంలో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు సన్మానం చేయించుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాలనీ సమస్య కేవలం సుధీర్ రెడ్డి వల్లే పరిష్కారం అయిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు మిట్టకంటి సత్తిరెడ్డి, కాలనీవాసులు టీ.వి.రావు, సుబ్బారావు, గణేష్, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తది తరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది



వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు

కందుకూరు, జూన్ 24: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొత్తగూడ రైతు వేది కలో నుంచి 'రైతు భరోసా విజయోత్సవ సంబరాలు'ను వీడియో కాన్ఫరెన్స్‌లో మం గళవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారులు వీక్షించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, 2025 సంవత్సరం వానాకాలానికి సంబంధించి జిల్లాలో రైతు భరోసా కింద మొత్తం 2,37,069 మంది రైతులకు రూ. 267.28 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసినట్లు తెలి పారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుం టున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు, ఉద్యా నవన శాఖ అధికారి సురేష్, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ , మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండు, డైరెక్టర్ ప్రశాంత్, సరి కొండ జగన్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు సోడపు వెంకటేష్ గౌడ్, తహసీల్దార్ గోపాల్, నాయబ్ తహసీల్దార్ శేఖర్, ఎంపీ డీఓ సరిత, వ్యవసాయ అధికారి లావణ్య, ఎంపీఓ గీత, ఉద్యానవన శాఖ అధికారి సౌమ్య, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఏఈఓలు రాజు, రాఘవాచారి, రైతులు ఎండి ఖదీర్, సంజీవరెడ్డి, దామోదర్ రెడ్డి, గంగుల సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆర్థిక పునరావాసం పథకానికి

16 మండలాల నుంచి 3,052 దరఖాస్తులు

మండలానికి ఒకరు చొప్పున ఎంపిక

రాజేందర్, అడిషనల్ డైరెక్టర్

మలక్ పేట, జూన్ 24: దివ్యాంగుల ఆర్థిక పునరావాసం కోసం దివ్యాంగుల సంక్షేమశాఖ హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల నుంచి ఆరు నెలల క్రితం దరఖాస్తులను స్వీకరిం చడం జరిగిందని దివ్యాంగుల సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రాజేందర్ తెలిపారు. కార్యాల యంలో మంగళవారం ఆయన మాట్లా డుతూ, 16 జిల్లాల నుంచి 3,052 దరఖా స్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల నుంచి మండలానికి ఒకరు చొప్పున ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన దరఖాస్తుదారుడికి రూ.50 వేలు పూర్తి సబ్సిడీ కింద సంక్షేమ శాఖ అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ సబ్సిడీతో దివ్యాంగులు చిరు వ్యాపారాలు చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నది శాఖ ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనకు వెళ్లడం, వివిధ పనులపై దృష్టి పెట్టడంతో దరఖాస్తుల పరిశీలన కాస్త ఆలస్యమైందని ఆయన తెలి పారు.

మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు

అంబర్ పేట - 198, అమీర్ పేట- 24, ఆసిఫ్ నగర్ - 497, బండ్లగూడ- 447, బహదూర్ పురా - 496, చార్మినార్ - 259, గోల్కొండ - 81 , హిమాయత్ నగర్ - 43, ఖైరతాబాద్ - 157, మారేడు పల్లి - 78, ముషీరాబాద్ - 160, నాంపల్లి - 162, సైదాబాద్- 201, సికింద్రాబాద్ - 100, షేక్ పేట - 109, తిరుమలగిరి - 40 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిశీలన చేసి ఆగస్టు చివరి వారంలో అభ్యర్థుల లిస్టు పెడతామని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన దివ్యాంగు లకు ఎలాంటి పూచికత్తు గాని, బ్యాంక్ గ్యారంటీ గాని అవసరం లేదని ఆయన తెలి పారు.

సబితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

- కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

బడంగ్ పేట్, జూన్ :24: కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని మర్చిపోయి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సవితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకో మని బీఆర్ఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు నాయక్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, శంకరయ్య, తది తరులు ధ్వజమెత్తారు. మహేశ్వరం మండలంలో బీఆ ర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతి రేక విధానాలకు పాల్పడుతోందన్న ఉద్దేశంతోనే పార్టీ మారడం జరిగిందని రాఘవేందర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం, గతంలో ఉన్న పథకాలను కూడా

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం కావడంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరి గిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సారథ్యంలోనే అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతోనే పార్టీ వీడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా అడ్డగోలుగా మాట్లా డితే సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చూపించాలని వారు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు హరిగోశపడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. సబిత ఇంద్రారెడ్డి నాయకత్వంలోని పనిచేస్తామని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, సామ జానారెడ్డి, పబ్బు ఆంజ నేయులు గౌడ్, అబ్బు బాలరాజ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కుమార్, దయానంద్ గౌడ్, ఎం. కుమార్ గౌడ్, మహేష్, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

మున్సిపల్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నరసింహగుప్తా

ఎల్బీనగర్, జూన్ 24: చైతన్యపురి డివిజన్‌లోని మునిసిపల్ కాల నీలో కార్పొరేటర్ నరసింహగుప్తా మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వాటర్ లైన్ విషయం, కొత్త రోడ్లు గురించి కార్పొరేటర్‌కు తెలియజేశారు. వెంటనే కార్పొరేటర్ స్పందించి అధికారులను పిలిపించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొత్త రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం రవి వర్మ , ఇన్‌స్పె క్టర్ సురేందర్, జవాన్ శ్రీకాంత్ , కాలనీ వాసులు శ్రీహరి, బీజేపీ డివిజన్ నాయకులు రుద్రారపు శంకర్, నరేందర్ రెడ్డి, అర్జున్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

మహిళా నాయకురాలను సన్మానిస్తున్న రెడ్డపాక రవి మాదిగ, తదితరులు

సైదాబాద్, జూన్ 24: యాకత్ పుర నియోజకవర్గం మాదిగ మహిళ సమాఖ్య నాయకురాలు లక్ష్మి మాదిగ, రెడ్డపాక రవి మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్య క్షుడు టీవీ నరసింహారావు మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సూరారం సుజాత మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వ హించాలన్నారు. ప్రతి మాదిగ బస్తీలో ఎమ్మార్పీఎస్ గద్దెలు ఏర్పాటు చేసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వ హించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా శ్రీనివాస్

కాచిగూడ, జూన్ 24: ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీగా 1998 బ్యా చ్‌కి చెందిన అనుమల శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. అదిలాబా ద్‌లోని డీటీసీలో డిఎస్పీగా బాధ్య తలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను డీజీపీ ఉత్తర్వులు జారీ చేయ డంతో ఈస్ట్ జోన్ ఏసీపీగా బాధ్య తలు చేపట్టారు. గతంలో నగరంతో పాటు తెలంగాణలోని పలు జిల్లాలో పనిచేసే ఉన్నతాధికారుల మెప్పు పొందాడు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోని 4 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల పరి రక్షణ కోసం ప్రజలు, యువత భాగస్వాములు కావాలని సూచిం చారు.

రూ.13 లక్షలతో వాంబే బస్తీలో

దుర్గమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ ఆలయ నిర్మాణం

మలక్ పేట, జూన్ 24: మూసారాం బాగ్ వాంబే బస్తీలో రూ.13 లక్షల జీహె చ్ఎంసీ నిధులతో దుర్గమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్లకు ఆలయాన్ని నిర్మిం చనున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బస్తీ నాయ కులు మైలపాక రామ్ చందర్, చిట్టుపాక ప్రభాకర్ లతో కలిసి మంగళవారం ఆలయ నిర్మాణ పనులను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, గతంలో ఆలయ నిర్మాణ పనుల్ని ప్రారంభించినప్పటికీ, అనివార్య కారణా లవల్ల పనులు అర్ధాంతరంగా నిలిచిపో యాయని ఆమె తెలిపారు. ఇటీవల తనను కలిసిన బస్తీ నాయకులు బోనాల ఉత్స వాల లోపుగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించడం జరిగిం దని ఆమె తెలిపారు. బోనాల పండుగ లోపుగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, బస్తీ వాసులకు అప్పగించాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకు నేలా సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా మని ఆమె బస్తీ వాసులకు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతని వ్వాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శరత్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు దేవేందర్, సురేందర్, దినేష్, కొంగర ప్రవీణ్, రమేష్, నవీన్ పాల్గొన్నారు.



వాంబే బస్తీలో ఆలయ నిర్మాణ పనులను బస్తీ నాయకులతో కలిసి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి

విద్యుదాఘాతంతో

ఇల్లు దగ్ధం..

భారీగా ఆస్తి నష్టం

గోల్నాక, జూన్ 24: అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం చోటుచే సుకున్నది. ప్రమాదంలో ఓ షాపింగ్ భవనం అగ్నికి ఆహుతికాగా భారీ ఆస్తి నష్టం జరి గింది..ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి.. కాచిగూడ కు చెందిన శ్రీరాజ్ షా (33).. బాగ్ అంబర్ పేట బతుక మ్మకుంటలోని ఓ భవనంలో ఎండీఎఫ్ పేరుతో ఫ్లైవుడ్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత సోమవారం రాత్రి అతను షాపు మూసి వేసి వెళ్లాడు. అదే రోజు అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో భవనంలోని పై అంత స్థులో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. అక్కడే నివాసమంటున్న కార్మికులు ఇది గమ నించి పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికా రులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో అదృష్ట వశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం సంభ వించనప్పటికీ రూ.10లక్షల వరకు విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేశారు . షాట్ సర్కిట్ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తక్షణమే బీసీ రిజర్వేషన్లను

పార్లమెంట్‌లో ఆమోదించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, జూన్ 24: కేంద్ర ప్రభుత్వానికి ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్ల మీద ఉన్న శ్రద్ధ బీసీల 42 శాతం రిజర్వేషన్లపై లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సం క్షేమ సంఘం జాతీయ కన్వీ నర్ గుజ్జ కృష్ణ తో కలిసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని పంపించిన రిజర్వేషన్ల కోసం తక్షణమే పార్ల మెంట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆమోదించాలని ఆయ న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెం బ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల తీర్మానం చేసి చేతులు దులుపు కుందని, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బీసీ సంఘాలు, మేధా వులు, న్యాయ నిపుణులు, అ న్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావే శం ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై తీవ్రస్థా యిలో ఒత్తిడి తీసుకురావాలని ఆయ న డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై జీవో జారీ చేయ కుండా స్థానిక ఎన్నికలు నిర్వ హిస్తే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను బొందపెడతామని హెచ్చరిం చారు. గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నందగో పాల్, బో య గోపి, ఉదయనేత, జి. వెంకటస్వామి, శివమ్మ, లక్ష్మణ్ గంగపుత్ర పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జూన్ 24 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అస్మా న్‌ఘడ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ శ్రావణి హాస్పిటల్, 11కేవీ సలీమా కార్టూన్, 11కేవీ జీఎం నగర్, 11కేవీ ఓవైసీ హాస్పిటల్, 11కేవీ ముంతాజ్ కాలేజ్, 11కేవీ సెవెన్ టెంపుల్స్, 11కేవీ రోషన్ డైయిరీ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ టీవీ స్టేషన్, 11కేవీ షా కాలనీ, 11కేవీ శంకర్ నగర్, 11కేవీ హరి హర క్షేత్రం, 11కేవీ ఖాన్‌నగర్, 11కేవీ సోమనాథ్ టెంపుల్, 11కేవీ దర్గా, 11కేవీ రాజ నరసింహ నగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఆయా ఫీడర్ల ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్కేపురం పరిధిలో..

ఆర్కే పురం, జూన్ 24: మోహన్ నగర్, ఆదర్శనగర్, చాణి క్యపురి, భవ్య హాస్పిటల్, సమతా పురి 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ డీఈ ఫర్హాత్ ఆలీ తెలిపారు. మోహన్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మోహన్ నగర్, స్నేహ పురి కాలనీ పరిసర ప్రాంతాలు. ఆదర్శనగర్ ఫీడర్ పరిధిలో నాగోల్ మూసీ టు అల్కాపురి సిగ్నల్ మెయిన్ రోడ్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్.1, 2, అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 టు 8 పరిసర ప్రాంతాలు. చాణిక్యపురి ఫీడర్ పరి ధిలో మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల 30 వరకు బండ్లగూడ, ఆనంద్ నగర్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు. భవ్య హాస్పి టల్ ఫీడర్ పరిధిలో బాలాజీ కాలనీ, మోహన్ నగర్, సమతా పురి, శృంగేరి కాలనీ, స్నేహపురి కాలనీ పరిసర ప్రాంతాలు. సమతా పురి ఫీడర్ పరిధిలో సమతాపురి కాలనీ, ఓల్డ్ సమతాపురి కాలనీ పరిసర ప్రాంతాలు.

పరిశ్రమల్లో కనీస వేతనాలు చెల్లించాలి

చర్లపల్లి, జూన్ 24: పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు చేసి కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయ కుడు, చర్లపల్లి ఇండస్ట్రీయల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివా సులు కోరారు.

చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్1లోని విక్టర్ బయోసైన్స్ కంపెనీలో కార్మిక చట్టా లను అమలు చేయకుండా పరిశ్రమ యజ మాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని పేర్కొంటూ మంగళవారం ఆందోళన చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికులకు కనీస వేతనాలు చెల్లిం చకపోవడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, లిప్స్ వంటి కార్మిక చట్టాలను అమలు చేయడంలేదన్నారు. జీవో నెం 117ప్రకారం కంపెనీలో పనిచేసే పని స్వభావం మేరకు వేతనాలు చెల్లించ కుండా మహిళా కార్మికులను భయభ్రాం తులకు గురి చేస్తూ పనిచేయించుకుంటు న్నారని ఆయన అన్నారు.

కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరి శ్రమ యాజమాన్యంపై సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.

ఎం ఫార్మసీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివ ర్సిటీ పరిధిలోని ఎం ఫార్మసీ పరీక్షా ఫీజును స్వీకరించ నున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎం ఫార్మ సీ(ఫీసీఐ)(ఆల్ స్పెషలైజేషన్స్) నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత కళాశా లలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు, పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరా లకు ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు(బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పూర్